# భారతదేశం: ప్రపంచ తల్లిపాల వారోత్సవం
# (1-7 ఆగస్టు 2026)

## సుస్థిరమైన జీవితానికి తల్లిపాల సంస్కృతి ని  ప్రోత్సహిద్దాం ;
## ఆదిశగా ఫలితాలు ఇస్తున్న కార్యక్రమాలను మరింత బలోపేతం చేద్దాం

### ప్రపంచ తల్లిపాల వారోత్సవం 2026 లక్ష్యాలు

- తల్లిపాలు శిశువులు మరియు చిన్నపిల్లల పోషణకు (IYCF) సుస్థిరమైన పోషణ విధానంగా కుటుంబాలు మరియు సమాజానికి తెలియజేయడం.
- తల్లిపాల సంస్కృతిని రక్షించి , ప్రోత్సహించి మరియు మద్దతు ఇచ్చే విధానాలు, కార్యక్రమాలను బలోపేతం చేయడం.
- ప్రభుత్వాలు, ఆరోగ్య సంస్థలు, సమాజం మరియు ప్రజల మధ్య సమన్వయాన్ని పెంపొందించి తల్లిపాల సంస్కృతికి అనుకూల వాతావరణాన్ని సృష్టించడం.



BP-33, Pitampura, Delhi-110034 | +91-11-42683059 | bpni@bpni.org | @bpniindia

# పరిచయం

ఈ సంవత్సరం ప్రపంచ తల్లిపాల వారోత్సవ సందేశం "సుస్థిరమైన జీవితానికి తల్లిపాల సంస్కృతి ని ప్రోత్సహిద్దాం; ఆదిశగా ఫలితాలు ఇస్తున్న కార్యక్రమాలను మరింత బలోపేతం చేద్దాం" ఈ సందేశం పిల్లల మనుగడ పోషణ మరియు అభివృద్ధిని మెరుగుపరచడంలో అలాగే తల్లి ఆరోగ్యాన్ని మరియు పర్యావరణ సుస్థిరతను ప్రోత్సహించడంలో తల్లిపాల సంస్కృతి అత్యంత ప్రభావవంతమైన చర్యలలో ఒకటిగా గుర్తిస్తున్నది.తల్లిపాలు సురక్షితమైనది , పోషకమైనది మరియు వాతావరణానికి అనుకూలమైన ఆహారాన్ని శిశువులకు అందిస్తుంది. అలాగే వాటి తయారీ, ప్యాకేజింగ్ లేదా రవాణా అవసరం లేకపోవడం వల్ల పర్యావరణ ప్రతికూల ప్రభావం ఉండదు.

అయితే, తల్లిపాల సంస్కృతి కేవలం తల్లి ప్రయత్నంతో మాత్రమే విజయవంతం కాదు. ఇందుకు అనుకూలమైన వాతావరణం అవసరం. కుటుంబాలు, సమాజం, పనిస్థలాలు, ఆరోగ్య వ్యవస్థలు మరియు ప్రభుత్వాలు కలిసి పనిచేసి తల్లిపాల సంస్కృతిని రక్షించాలి, ప్రోత్సహించాలి, మరియు మద్దతు ఇవ్వాలి. నైపుణ్యవంతమైన కౌన్సెలింగ్, ప్రసూతి రక్షణ, తల్లిపాల అనుకూల ఆసుపత్రులు, తల్లిపాల ప్రత్యామ్నాయాల (IMS) చట్టాన్ని సమర్థవంతంగా అమలు చేయడం మరియు బలమైన సమాజ మద్దతు ప్రతి తల్లికి విజయవంతంగా తల్లిపాలు ఇవ్వడాన్ని సాధ్యం చేస్తాయి.

ప్రపంచ తల్లిపాల వారోత్సవం 2026 ఈ వ్యవస్థలను బలోపేతం చేయడానికి మరియు ప్రతి చిన్నారికి ఆరోగ్యకరమైన, స్థిరమైన జీవితానికి ఉత్తమమైన ప్రారంభాన్ని అందించాలనే మన సంకల్పాన్ని పునరుద్ధరించుకునే అవకాశం కల్పిస్తున్నది.

# భారతదేశంలో తల్లిపాల సంస్కృతి పరిస్థితి

పిల్లల సంపూర్ణ ఆరోగ్యానికి బిడ్డ పుట్టిన గంటలోపు తల్లిపాలు ఇవ్వడం ప్రారంభించి , మొదటి ఆరు నెలల వయస్సు కాలం పూర్తిగా తల్లిపాలు ఇవ్వడం మరియు రెండు సంవత్సరాల వయస్సు వరకు తగిన పూరకాహారంతో పాటు కొనసాగించాలని అంతర్జాతీయ మరియు జాతీయ సంస్థలు సిఫార్సులు సూచిస్తున్నాయి.

జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే (NFHS-6, 2023-24) ప్రకారం, భారతదేశం ఆసుపత్రి ప్రసవాలు మరియు పలు తల్లి, శిశు ఆరోగ్య సూచకాలలో పురోగతి సాధించింది. అయితే, ముఖ్యమైన IYCF సూచకాలలో ఇంకా మెరుగుదల అవసరం ఉంది.

బిడ్డ పుట్టిన వెంటనే తల్లిపాలు (ఒక గంటలోపు) శాతం 50.1% కు పెరిగింది. అయినా కూడా ప్రతి ఇద్దరు నవజాత శిశువుల్లో ఒకరికి మొదటి గంటలోపు తల్లిపాలు అందడం లేదు. ఆందోళన కలిగించే విషయం ఏమిటంటే మొదటి ఆరు నెలలలో కేవలం తల్లిపాలు ఇచ్చే శాతంలో తగ్గుదల కనిపించింది, NFHS-5 లో 63.7% నుండి NFHS-6 లో 55.8% కు తగ్గింది.


అయితే, 6-23 నెలల వయస్సు గల పిల్లల్లో కేవలం 15.3% మందికే కనీస ఆమోదయోగ్యమైన పూరక ఆహారం (Minimum Acceptable Diet) లభిస్తున్నట్లు ఉంది. ఇది పూరక ఆహారంలో ఉన్న లోటును సూచిస్తుంది.

మొదటి గంటలో తల్లిపాల ప్రారంభ విషయంలో కొన్ని రాష్ట్రాలు వెనుకబడి ఉన్నాయి. ఢిల్లీ, ఒడిశా వంటి రాష్ట్రాలు మెరుగైన స్థాయిలో ఉండగా, హర్యానా, ఉత్తర ప్రదేశ్, రాజస్థాన్, మధ్య ప్రదేశ్, ఢిల్లీ, ఒడిశా వంటి రాష్ట్రాలలో మొదటి ఆరు నెలలు పూర్తి కాలం తల్లి పాలు ఇచ్చే శాతం తగ్గుదల కనిపించింది.


ఈ ఫలితాలు క్రింది అంశాలను మరింత బలోపేతం చేయవలసిన అవసరాన్ని స్పష్టం చేస్తున్నాయి.

- తల్లిపాల పై నైపుణ్యంతో కూడిన సలహా సేవలు
- ఆసుపత్రులలో తల్లిపాల అనుకూల విధానాలు
- శిశు ఆహార ఉత్పత్తుల వాణిజ్య ప్రచారాల నుండి కుటుంబాలకు రక్షణ
- ప్రసూతి రక్షణ పథకాల విస్తరణ
- సమాజ స్థాయిలో బలమైన మద్దతు వ్యవస్థల ఏర్పాటు.

భారతదేశంలో మొదటి 6 నెలల పూర్తి కాలం తల్లిపాలు ఇస్తున్న ధోరణి (%)




మొదటి గంటలో తల్లిపాల ప్రారంభం మరియు ఆసుపత్రి ప్రసవాలు (%)



# WBTi ఇండియా - 2025 నివేదికలోని ముఖ్యాంశాలు

వరల్డ్ బ్రెస్ట్ ఫీడింగ్ ట్రెండ్స్ ఇనిషియేటివ్ (WBTi) ఇండియా 2025 నివేదిక భారతదేశంలో తల్లిపాల పరిరక్షణ, ప్రోత్సాహం మరియు మద్దతుకు సంబంధించిన విధానాలు, కార్యక్రమాలను 10 కీలక సూచికల ఆధారంగా సమగ్రంగా అంచనా వేసింది.

ఈ అంచనాను బ్రెస్ట్ ఫీడింగ్ ప్రమోషన్ నెట్‌వర్క్ ఆఫ్ ఇండియా (BPNI) పారదర్శకమైన, బహుళ భాగస్వామ్య మరియు ఆధారపూర్వక విధానంలో నిర్వహించింది.

ఈ నివేదికలో భారతదేశంలో అమలులో ఉన్న తల్లిపాల విధానాలను మరింత సమర్థవంతంగా అమలు చేయడానికి అవసరమైన ప్రాధాన్య సిఫార్సులు వివరించబడ్డాయి.



తక్షణచర్య అవసరమైన మూడు ముఖ్యమైన ప్రాధాన్య అంశాలు

1. ఆరోగ్య సంస్థల్లో తల్లిపాల మద్దతును బలోపేతం చేయాలి
   ప్రతి తల్లి ప్రసవం జరిగిన వెంటనే నైపుణ్యం కలిగిన ఆరోగ్య సిబ్బంది నుండి తల్లిపాలపై సరైన సహాయం, మార్గదర్శకత్వం మరియు ప్రోత్సాహం పొందేలా చర్యలు తీసుకోవాలి.

2. IMS చట్టాన్ని సమర్థవంతంగా అమలు చేసి తల్లిపాల సంస్కృతిని రక్షించాలి తల్లిపాల ప్రత్యామ్నాయాలు (Breastmilk Substitutes), ఫీడింగ్ బాటిళ్లు మరియు శిశు ఆహార ఉత్పత్తుల అనుచిత వాణిజ్య ప్రచారాన్ని పూర్తిగా అరికట్టేందుకు IMS చట్టాన్ని కఠినంగా అమలు చేయాలి.

3. ప్రసూతి రక్షణను బలోపేతం చేయాలి
   ఉద్యోగినులైన ప్రతి తల్లికి తగినంత సెలవు, ఆదాయ భద్రత మరియు ఉద్యోగ స్థలంలో తల్లిపాలకు అనుకూలమైన సౌకర్యాలు అందుబాటులో ఉండేలా చూడాలి, తద్వారా వారు తల్లిపాలను విజయవంతంగా కొనసాగించగలుగుతారు.

## ఉత్తమమైన తల్లి పాలిచ్చే పద్ధతులను ప్రోత్సహించేందుకు ప్రస్తుతం ఉన్న తల్లిపాల విధానాలు ు మరియు కార్యక్రమాలను బలోపేతం చేద్దాం.

## తల్లిపాల సంస్కృతికి అనుకూలమైన ఆసుపత్రి సేవలను మెరుగుపరచడం

-తల్లిపాల సంస్కృతి అనేది ఒక సహజ ప్రక్రియ అయినప్పటికీ, ఇది నేర్చుకోవలసిన నైపుణ్యం కూడా. దానికి తరచుగా సమయానుకూల సహాయం అవసరం. ప్రసవం తర్వాత మొదటి గంటలు మరియు మొదటి కొన్ని రోజులు తల్లిపాలను బిడ్డకు అందించడంలో కీలకం. ఈ సమయంలో తల్లులు కౌన్సిలింగ్ సంప్రదింపులు, ప్రోత్సాహం మరియు ఆచరణాత్మక సహాయం పొందాలి, తద్వారా వారు తొందరగా తల్లిపాలను ప్రారంభించి, పూర్తి కాలం వరకు కొనసాగించగలుగుతారు.

- అయినా, ఆసుపత్రి ప్రసవాల రేటు ఎక్కువగా ఉన్నప్పటికీ, అనేక ఆరోగ్య సంస్థలు తల్లిపాలను ప్రోత్సహించడంలో ఇంకా సవాళ్లను ఎదుర్కొంటున్నాయి. వీటిలో తగిన ఆసుపత్రి విధానాలు లేకపోవడం, శిక్షణపొందిన ల్యాక్టేషన్ సలహాదారుల కొరత, సిబ్బందికి శిక్షణ లేకపోవడం, ప్రసవం తర్వాత తల్లిపాలు ఆలస్యంగా ప్రారంభించడం, తల్లి-శిశువులను వేరుగా ఉంచడం, పాల పొడర్ల అనుచిత ఉపయోగం, తగిన తల్లిపాల కౌన్సిలింగ్ గదుల కొరత మరియు శిశు ఆహార కంపెనీల వాణిజ్య ప్రభావం కొనసాగడం వంటివి ఉన్నాయి.





# తల్లిపాల సంస్కృతి ని రక్షించేందుకు IMS చట్టాన్ని సమర్ధవంతంగా అమలు చేయాలి

తల్లిపాల ప్రత్యామ్నయాలు, ఫీడింగ్ బాటిళ్లు మరియు శిశు ఆహార పదార్థాల యొక్క వాణిజ్య ప్రమోషన్లు తల్లిపాలకు అనుకూలమైన ఉత్తమమైన ఆచరణలను దెబ్బతీస్తూనే ఉన్నాయి. ప్రపంచంలోనే అత్యంత బలమైన న్యాయ పరిరక్షణల్లో ఒకటిగా ఉన్న తల్లిపాల ప్రత్యామ్నాయాలు , ఫీడింగ్ బాటిల్స్ మరియు శిశు ఆహార పదార్థాల (ఉత్పత్తి, సరఫరా మరియు పంపిణీ) నియంత్రణచట్టం, 1992 (2003లో సవరణ)" భారత దేశంలో అమలు ఇంకా అసమగ్రంగానే ఉంది.

IMS చట్టం ప్రకారం రెండు సంవత్సరాల వయసు వరకు పిల్లలకు ఏ విధమైన మీడియా ద్వారా కూడా శిశు ఆహార ప్రత్యామ్నాయాల ప్రమోషన్లు, ఫీడింగ్ పరికరాల ప్రచారం నిషేధం, అలాగే శిశు ఆహారంపై లేబులింగ్ కు కూడా నియమాలు ఉన్నాయి.

అయితే, IMS చట్ట ఉల్లంఘనలు ఆరోగ్య సంస్థలు, డిజిటల్ మరియు సామాజిక మీడియా వేదికలు, ఆన్‌లైన్ మార్కెటింగ్, ఇన్ఫ్లుయెన్సర్ల ప్రభావం, ఆఫర్లు మరియు ఇతర ప్రచార కార్యకలాపాల ద్వారా ఇంకా కొనసాగుతున్నాయి. WBTi ఇండియా 2025 నివేదికలో IMS చట్టం పరిమిత పర్యవేక్షణ, బలహీన అమలు, తగిన బాధ్యతల నిర్వాహకులు లేకపోవడం వంటి అంశాలను ప్రధాన అవరోధాలుగా గుర్తించింది.

తల్లిపాల సంస్కృతిని రక్షించడానికి ప్రభుత్వాలు, ఆరోగ్య సంస్థలు, వృత్తి నిపుణసంస్థలు మరియు పౌర సమాజం సమన్వయంతో పనిచేయాలి తల్లులకు తప్పుడు లేదా అనుచితమైన ప్రమోషన్ల ప్రభావం లేకుండా శిశు మరియు చిన్నారుల ఆహారం గురించి సరైన పక్షపాతం లేని సమాచారాన్ని అందేలా చూడాలి




అనుచితమైన వ్యాపార ప్రమోషన్ల నుండి కుటుంబాలను రక్షించడంతోనే తల్లిపాల సంస్కృతి ప్రారంభమవుతుంది. IMS చట్టాన్ని సమర్ధవంతంగా అమలు చేయడం ద్వారా తల్లిదండ్రులకు శిశువులు మరియు చిన్నారుల ఆహారం గురించి సరైన, పక్షపాతం లేని సమాచారం అందించడం సాధ్యం.

# తల్లులందరికీ ప్రసూతి రక్షణను అమలు చేయడం

భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 42 ప్రకారం, న్యాయమైన మరియు మానవీయమైన పని పరిస్థితులు, ప్రసూతి సహాయం కల్పించడం రాష్ట్ర బాధ్యత. తల్లులు తల్లిపాలను ప్రారంభించి, కొనసాగించడానికి, ముఖ్యంగా తొలి ఆరు నెలల కాలంలో, ప్రసూతి రక్షణ ఎంతో అవసరం.

మాతృ ప్రయోజనాల చట్టం, 1961 (2017లో సవరణ) ప్రకారం, మొదటి ఇద్దరు పిల్లల వరకు మహిళలకు 26 వారాల వేతనంతో కూడిన ప్రసూతి సెలవు, పాలిచ్చే విరామాలు, 50 లేదా అంతకంటే ఎక్కువ మంది ఉద్యోగులు ఉన్న సంస్థల్లో క్రిష్ సదుపాయాలు, సాధ్యమైనచోట వర్క్-ఫ్రమ్-హోమ్ (ఇంటినుంచి పని) వంటి నిబంధనలు ఉన్నాయి. ఈ చట్టానికి తోడు "మదర్స్ అబ్సొల్యూట్ అఫెక్షన్ (MAA)" కార్యక్రమం ద్వారా ఆరోగ్య వ్యవస్థలో కౌన్సెలింగ్ మరియు నైపుణ్యమైన సహాయం అందించబడుతుంది. "ప్రధాన మంత్రి మాతృ వందన యోజన (PMMVY)" ద్వారా అర్హత కలిగిన గర్భిణీ మరియు పాలిచ్చే తల్లులకు ఆర్థిక సాయం అందుతుంది.

అయితే, ఈ కార్యక్రమాలు ఉన్నప్పటికీ గణనీయమైన లోపాలు ఇంకా ఉన్నాయి. అనేక మహిళలు, ముఖ్యంగా అసంఘటిత రంగంలో పనిచేసే వారు, ప్రసూతి ప్రయోజనాల నుండి ఇప్పటికీ దూరంగానే వున్నారు. ప్రసూతి హక్కుల గురించి అవగాహన లోపంగా ఉంది. అనేక కార్యాలయాల్లో తల్లిపాల సంస్కృతికి అనుకూలించే వాతావరణం ఇంకా లభ్యం కావడం లేదు.

ప్రతి పనిచేసే తల్లికి సమయం, రక్షణమరియు మద్దతు లభిస్తేనే తల్లిపాలను విజయవంతంగా కొనసాగించగలదు. ప్రసూతి రక్షణలో పెట్టుబడి పెట్టడం అనేది ఆరోగ్యకరమైన పిల్లలు, ఆరోగ్యవంతమైన తల్లులు మరియు ఆరోగ్యకరమైన శ్రామిక శక్తి కోసం పెట్టే పెట్టుబడి వంటిది.





# ప్రపంచ తల్లిపాల వారోత్సవం 2026
# కార్యాచరణ సూచనలు (Action Ideas)

## ప్రభుత్వ శాఖలు (Government Departments)

**ఆరోగ్యం మరియు కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ (MoHFW):**
NFHS-6లో జననం తరువాత మొదటి గంటలో తల్లిపాలను ప్రారంభించే శాతం తగ్గిన రాష్ట్రాలకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తూ, ప్రభుత్వ మరియు ప్రైవేట్ ఆసుపత్రులలో IMS చట్టం అమలు మరియు MAA కార్యక్రమంపై రాష్ట్ర, జిల్లా స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి..

**భారత ఆహార భద్రత మరియు ప్రమాణాల సంస్థ (FSSAI):**
రాష్ట్ర స్థాయిలో ఆహార భద్రత అధికారులకు IMS చట్టంలోని నిబంధనలు, శిక్షలు మరియు వారి బాధ్యతలపై శిక్షణా కార్యక్రమాలు నిర్వహించాలి.
IMS చట్టాన్ని సమర్థవంతంగా అమలు చేయడానికి పర్యవేక్షణను మరింత బలోపేతం చేయాలి.

**కార్మిక మరియు ఉపాధి మంత్రిత్వ శాఖ (MoLE):**
సంఘటిత మరియు అసంఘటిత రంగాలలో పనిచేసే మహిళలకు ప్రసూతి హక్కులు, మాతృత్వ రక్షణమరియు తల్లిపాల మద్దతుపై అవగాహన పెంపొందించాలి.
ఫిర్యాదుల పరిష్కార పోర్టల్‌లో నమోదైన ఫిర్యాదులను క్రమం తప్పకుండా సమీక్షించి తగిన చర్యలు తీసుకోవాలి.

## ఆరోగ్య సంస్థలు (Health Facilities)

- ప్రతి ఆసుపత్రి తల్లిపాల ప్రోత్సాహానికి సంబంధించిన లిఖితపూర్వక విధానాన్ని (Breastfeeding Policy) రూపొందించి, దాని అమలును పర్యవేక్షించడానికి కమిటీ ఏర్పాటు చేయాలి.
- గర్భధారణసమయంలోనే (ANC) తల్లిపాలపై సలహా సేవలను ప్రారంభించి, గర్భిణీలు మరియు వారి కుటుంబ సభ్యులకు అవగాహన కల్పించాలి.
- ప్రసూతి సేవలు అందించే అన్ని ప్రభుత్వ మరియు ప్రైవేట్ ఆసుపత్రులు Breastfeeding-Friendly Hospital Assessment నిర్వహించి, Breastfeeding-Friendly Hospital గుర్తింపు పొందేందుకు కృషి చేయాలి.
- మరిన్ని వివరాలకు: bfhi-india.in సైట్ ను సందర్శించండి.

## పౌర సమాజం మరియు సమాజ సభ్యులు (Civil Society & Communities)



- తల్లి పాల ప్రత్యామ్నాయాలు ,ఫీడింగ్ బాటిళ్లు ,శిశు ఆహార ఉత్పత్తుల అనుచిత ప్రచారం కనిపించినట్లయితే, సంబంధిత జిల్లా ఆహార భద్రత అధికారికి ఫిర్యాదు చేయాలి. దాని ప్రతిని FSSAI ముఖ్య కార్యనిర్వాహణాధికారి (CEO) మరియు BPNIకు పంపాలి.



- గర్భధారణకు ప్రణాళిక వేసే కుటుంబాలు తల్లిపాల అనుకూల ప్రసూతి ఆసుపత్రులను ఎంపిక చేసుకోవాలి మరియు గర్భధారణసమయంలోనే తల్లిపాలపై సలహా సేవలను కోరాలి. - మాతృత్వ ప్రయోజనాల చట్టం మరియు ఇతర ప్రసూతి హక్కులపై కుటుంబాలు, కార్యాలయాలు మరియు సమాజంలో అవగాహన పెంపొందించాలి.



- ఉద్యోగినులైన గర్భిణీలు లేదా పాలిచ్చే తల్లులకు ప్రసూతి హక్కులు నిరాకరించబడితే, సంబంధిత ప్రభుత్వ పోర్టల్ లో ఫిర్యాదు చేయాలని ప్రోత్సహించాలి.


భారత తల్లిపాల ప్రోత్సాహక నెట్ వర్క్ (BPNI)
చిరునామా: బిపి-33, పీతంపుర, న్యూ ఢిల్లీ-110034. టెల్: 91-11-42683059

bpni@bpni.org
http://www.bpni.org
@bpniindia
@bpni.org
https://www.youtube.com/user/bpniindia





**BPNI గురించి:** భారత బ్రెస్ట్ ఫీడింగ్ ప్రమోషన్ నెట్ వర్క్ (BPNI) ఒక స్వతంత్ర, లాభాపేక్షలేని జాతీయ సంస్థ. గత 34 సంవత్సరాలుగా తల్లిపాల పరిరక్షణ, ప్రోత్సాహం మరియు శిశు-బాల్య పోషణమెరుగుదలకు కృషి చేస్తోంది.

**సంస్థ ముఖ్య కార్యకలాపాలు:**
- విధానాల విశ్లేషణ - ప్రజా విధానాల కోసం వకాల్తా (Advocacy) - సామాజిక చైతన్యం - శిక్షణ - పరిశోధన - సమాచార ప్రచారం- IMS చట్టం అమలుపై పర్యవేక్షణ

ప్రపంచవ్యాప్తంగా అమలవుతున్న World Breastfeeding Trends Initiative (WBTi) కార్యక్రమానికి BPNI ప్రపంచ కార్యదర్శిత్వ సంస్థ (Global Secretariat)గా వ్యవహరిస్తోంది. అలాగే, *International Baby Food Action Network (IBFAN)*లో సభ్య సంస్థగా కొనసాగుతోంది.

**BPNI నైతిక విధానం (Ethical Policy)**
శిశు పాలు, ఫీడింగ్ బాటిళ్లు లేదా శిశు ఆహార ఉత్పత్తులు తయారు చేసే సంస్థల నుండి BPNI ఎటువంటి ఆర్థిక సహాయం లేదా ఇతర మద్దతును స్వీకరించదు. ప్రయోజనాల సంఘర్షణ (Conflict of Interest) ఉన్న సంస్థలతో BPNI ఎలాంటి అనుబంధాన్ని కలిగి ఉండదు. ప్రపంచ తల్లిపాల వారోత్సవాన్ని నిర్వహించే ప్రతి ఒక్కరూ ఈ నైతిక ప్రమాణాలను పాటించాలని BPNI విజ్ఞప్తి చేస్తోంది.

**రచన మరియు సంపాదకత్వం:**
డా. జె.పి. ధాధిచ్, డా. అరుణ్ గుప్తా మరియు డా. సుపుర్ బిద్లా డిజైన్: అమిత్ దాహియా



WBW 2025 Telugu Action Folder
Resource: BPNI's WBW 2025 English Action Folder
Telugu Translation by:
**Dr. K. Kesavulu**
MBBS DCh NIPCP FIAP
Member National Advisory Committee-BPNI
BPNI Trainings Co-ordinator,
IYCF National Trainer & Course Director
President: IAP Sri Sathya Sai District Branch,
President: NNF Sri Sathya Sai District Branch,
CIAP EB Member 2000 & 2024, AP
Former Civil Surgeon Paediatrician &
Medical Superintendent Dist. Hospital,
Hindupur - 515 201. Sri Sathya Sai Dt. A.P.
email: doctorkesavulu@gmail.com
Translation Assisted By: **B. Nooruddin,** Penukonda
**J. Prakash,** Hindupur.

